నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,29 జూలై 2024

చురుగ్గా జనసేన క్రియాశీలక సభ్యత్వాలు

- అతిథిగా పాల్గొంటున్న ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని నర్సాపురం, మొగల్తూరు, నరసాపురం పట్టణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుంది. ఈ కార్యక్రమాలన్నింటికీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. క్రియాశీలక సభ్యత్వం వల్ల శారీరకంగా ఇబ్బందులు పడ్డవారికి, ప్రమాదాలు జరిగి అవయవాలు కోల్పోయిన వారికి, మరణాలు సంభవించిన సందర్భాల్లో క్రియాశీలక సభ్యత్వం ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ ఆ కుటుంబాలకు తోడ్పాటున అందిస్తుంది. ఈ నియోజకవర్గంలో ఇటీవల ఇబ్బందులు పడ్డ వారికి చెక్కులను కూడా అందజేశారు. ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సహకారం ఎలా ఉన్నా జనసేన పార్టీ సభ్యత్వం వల్ల ఎక్కువ మేలు జరిగే అవకాశం ఉండటంతోఈ సభ్యత్వాన్ని తీసుకునేందుకుముందుకు వస్తున్నారు. ఆదివారం తూర్పు తాళ్ళు, కొప్పర్రు, పట్టణంలోని చినమామిడిపల్లి తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.

శోకం మిగిల్చి శాంతిస్తున్న గోదారమ్మ

- క్రమంగా తగ్గుతున్న వరద - పునరావాస కేంద్రాల్లోనే భాదితులు

వేలేరుపాడు,మేజర్న్యూస్: వరదలు చుట్టు ముట్టి తట్టా బుట్టా సర్దుకుని సురక్షిత ప్రాంతాలలో జీవనం గడుపుతున్న వరద బాధితులకు శోకం మిగిలింది.వారం రోజులుగా అనేక గ్రామాలను పోటెత్తిన గోదారమ్మ నెమ్మదిగా శాంతిస్తోంది.శనివారం రాత్రికి భద్రాచలం వద్ద 53.8కి చేరిమూడవ ప్రమాదహెచ్చరికస్థాయిదాటిపరవళ్ళు తొక్కింది. ఆదివారం ఉదయం నుండి సాయంత్రానికి 47 అడుగులకు చేరి నెమ్మదిగా తగ్గుతోంది.జల దిగ్బంధంలో చిక్కుకున్న30 గ్రామాల ప్రజలు బిక్కు మంటూ కాలం గడిపారు. నీట మునిగిన ఇళ్ళు కూలిపోకుండా ఉన్నాయో లేదో అన్న ఆందోళనలో వరద బాధితులు ఉన్నారు.అనేక గ్రామాలకు వారం రోజులుగా పోటెత్తి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉక్కిరి బిక్కిరి చేసిన వరదఉధృతివలన ప్రజాజీవనంఅస్తవ్యస్తంగా మారింది. ఇళ్ళు,పంటలు నీట మునిగిబతుకు జీవుడా అంటూ కాలం వెళ్ళ దీస్తున్న నిర్వాసితులకు శోకం మిగిలింది. పోలవరంప్రాజెక్టుబ్యాక్ వాటర్, గోదావరి ఉపనదులు పొంగి ప్రతీ ఏటా ఇదే బీభత్సం సృష్టిస్తున్న వరద ఉధృతికి నిర్వాసితులకు అల్లాడి పోతున్నారు.గత ప్రభుత్వం పై ఆశలు పెట్టుకున్న ఆర్అండ్ఆర్ నిర్వాసితులు 5ఏళ్లు అడియాసలే మిగిలాయి .కూటమి ప్రభుత్వం పై తిరిగి ఎన్నో ఆశలతో ఈ సారైనా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని తమ గ్రామాలు శాశ్వతంగా వదిలి పెట్టి వెళ్లి పోతామని నిర్వాసితులు వేడుకుంటున్నారు. ప్రతీ సంవత్సరం గోదావరి వరదలకునానఇబ్బందులతో అష్టకష్టాలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెద వాగు ప్రాజెక్టు వరదలకు 12 గ్రామాల ముంపు నకుగురైనభాదితులుశాశ్వతఇళ్ళునిర్మించాలని వేడుకుంటున్నారు.

ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటాం

- పడవ,ద్విచక్ర వాహనం, ట్రాక్టర్‌పై ప్రయాణించి లంక వాసులకు కలెక్టర్ భరోసా

ఆచంట,మేజర్న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం అయోధ్యలంకలో గోదావరి వరద ముంపుకు గురైన బీసీ కాలనీ, మర్రిమూల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోదావరి వరద ఉధృతి అంతకంతకు పెరుగుతున్ననేపథ్యంలోలంకవాసులయోగక్షేమలను తెలుసుకునేం దుకు జిల్లా కలెక్టర్ ఆచంట మండలం కోడేరు రేవు నుండి పడవపై అయోధ్య లంక మర్రిమూల గ్రామానికి చేరుకున్నారు. కొంత దూరం ద్విచక్ర వాహనంపై ప్రయాణించి, మరి కొంత దూరం ట్రాక్టర్‌పై ప్రయాణించి బీసీ కాలనీకు చేరుకోవడం జరిగింది.మార్గంమధ్యలో అంగన్వాడి ఫ్రీస్కూల్‌లోఏర్పాటుచేసినమెడికల్‌క్యాంపును పరిశీలించి, ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నారా,అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా,పాము, కుక్క, తేలు కాటుకు అవసరమైన అత్యవసర మందులుఉన్నాయా,వాటినిఎలా వినియోగిం చాలో శిక్షణ ఉందా అనిఆరాతీశారు.అలాగే అంగన్వాడీలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేస్తున్నారా, గుడ్లను ఇస్తున్నారా అని తెలుసుకుని,స్టాకురిజిస్టర్లనుపరిశీలించారు. పుచ్చ లంక నుండిమర్రిమూలకు బ్రిడ్జి ఏర్పాటుతో సమస్య తీరుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, నూనె,కందిపప్పు వస్తువులను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్,తహసిల్దార్ ఐ.పి శెట్టి, ఎంపీడీవో పి.నరసింహ ప్రసాద్, సచివాలయం సెక్రటరీ సి.హెచ్ పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని పాఠశాలకు పంపించాలి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థిని పాఠశాలకు పంపించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గిరిజన ప్రైమరీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మడకం కృష్ణ మోహన్ తెలిపారు.మండలంలోని రెడ్డి బొడ్డేరు పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయన పంపిణీ చేశారు.ఈసందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి విద్యార్థిని బడికి పంపించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని కొబ్బరి మొక్కలు మునగ అరటి వివిధ రకాల కూరగాయల మొక్కలను విద్యార్థుల తల్లిదండ్రులతో నాటించారు.

నేడు లంక గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడీలకు సెలవు

- 'మీకోసం' కూడా రద్దు : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్ న్యూస్: జిల్లాలో కొనసాగుతున్న గోదావరి వరద కారణంగా సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ "మీకోసం" రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అలాగే మండల, డివిజన్ స్థాయిలో జరగాల్సిన మీకోసం కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి ప్రాంతంలో వరద తాకిడికిగురైన మండలాల్లోని లంక గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలకు కూడా సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి చేయూత

- ఫోటోగ్రాఫర్,మీ సేవ నిర్వాహకుడు తాటి బాలాజీ

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: వేలేరుపాడు మండలానికి చెందిన రామవరం ఇప్పల గుంపు, కోటగుంపు, అల్లూరి సీతానగరం గ్రామాలలో వరదబాధితులైన 50 కుటుంబాలకు రైస్, నిత్యవసర సరుకులు, కూరగాయలు, బట్టలు అందించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్,మీసేవ నిర్వాహకుడు తాటి బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం ఆయా గ్రామాలలో వరద బాధితులను కలిసి వారికి ధైర్యాన్ని కల్పించేందుకు తనతోపాటు తన సహచరులు ఫోటోగ్రాఫర్స్ కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాను చేసిన సేవకు వరద బాధితులు ఆనంద వ్యక్తం చేశారు. అలాగే తాటి బాలు చేసిన సహాయాన్ని పలువురు అతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మనీకే శ్రీను,ఏలూరు జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ పిఆర్ఓ ప్రదీప్,జీలుగుమిల్లి యూనియన్ మోషే తాటి భీమరాజు, కంటిపల్లి నాగేంద్ర,పిట్టా ప్రసాద్, గడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏటిగట్టును పరిశీలించిన ఎమ్మెల్యే,ఆర్డీవో

నర్సాపురం,మేజర్ న్యూస్ : వట్టణంలోని పొన్నవల్లి ప్రాంతంలో ఏటిగట్టు వద్ద గోదావరి వరద ఉధృతిని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఏటిగట్టు పరిరక్షణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

- తమ్మిలేరు రిజర్వాయర్ నీటిని విడుదల చేసిన మంత్రి పార్థసారధి

చాట్రాయి,మేజర్న్యూస్:ఏలూరుజిల్లాలోనిచాట్రాయిమండలం మంకొల్లు గ్రామంలో నిర్మించిన తమ్మిలేరు రిజర్వాయర్ నుండి సుమారు 4 వేల ఎకరాల సాగుకు 40 క్యూసెక్కుల నీటిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖలమంత్రి కొలుసు పార్థసారధి ఆదివారం విడుదల చేశారు.తొలుత వేద మంత్రాలతో గంగమ్మకు పూజలు నిర్వహించి హారతి ఇచ్చి మంత్రినీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పు డూ కృషి చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం పట్టిసీమ వట్టిసీమ అని, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అంది ంచకుండా నిర్లక్ష్యంచేసిందన్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయ ుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, మరల పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టా కు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాలో, నూజివీడు నియోజకవర్గంలోవర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతోతులతుగాలనిసుఖసంతోషాలతో ఆనందంగా ఉండా లని ఆ దేవుణ్ణి కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. మంకొల్లు చిన్న కెనాల్ ద్వారా 24 కూసెక్కుల నీటిని 1000 ఎకరాల సాగుకు విడుదల చేసి నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సబ్ ఇంజనీర్, దేవప్రసాదం, డివిషనల్ ఇంజనీర్ శ్రీనివాసు, జేఈ, సతీష్ అగ్రికల్చర్ అధికారులుతహసీల్దార్,మరియుపార్టీనాయకులు పాల్గొన్నారు.

గోదావరి వరదల్లో చిక్కుకున్న పశువులను రక్షించిన మంత్రి

- మానవత్వం చాటుకున్న డా.'నిమ్మల'

యలమంచిలి,మేజర్ న్యూస్ : యలమంచిలి మండలం కనకాయలంక గ్రామ పంచాయతీ మర్రిలంకలో వరద ముంపులో చిక్కుకున్న 150కి పైగా మూగజీవాలైన పశువులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రక్షించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన గోదావరిలో పడవపై ప్రయాణించి స్వయంగా అక్కడికి వెళ్లి పశువులను మర పడవల ద్వారా రైతులతో కలిసిఒడ్డుకు చేర్చారు. వరదలో చిక్కుకున్న పశువులను రక్షించమని రైతులు కోరగా స్పందించారు. గోదావరి వరద ముంపు గ్రామాలైన కనకాయలంక, పెదలంక గ్రామాల్లోఅధికారులు, కూటమినాయకులతో కలిసివిస్తృతంగా పర్యటిం చారు. గోదావరి వరద ముంపు కనకాయలంక,పెదలంక గ్రామాల్లో బాధితులను పరామర్శించి ప్రభుత్వ సాయంగా 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి రామానాయుడు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు వరద బాధితులకు చిన్నపాటి ఇబ్బంది తలెత్తుకుండా ఉండేలాచూడాలని ఇచ్చిన ఆదేశాల కు అనుగుణంగా గోదావరి వరద నీరు తగ్గి సాధారణ పరిస్థితిలు వచ్చేవరకు అధికారులంతా క్షేత్ర స్థాయిలోనే పనిచేయాలని చెప్పామ న్నారు. ఈ కార్యక్రమంలో బొప్పనహరికిషోర్,బోనం నాని, ముచ్చర్ల శ్రీనివాసు, అరిమిల్లి రామ శ్రీనివాసు,రుద్రరాజు సత్యనారాయణరాజు, ముసుకుడి శ్యాంబాబు, పులిశ్రీరామ్‌మూర్తి, కడలి సత్యనారాయణ ,తదితరులు హాజరయ్యారు.

బిల్లిమిల్లి ఏజెన్సీలో గిరిజనుడి హత్య

కొయ్యలగూడెం,మేజర్న్యూస్: కొయ్యలగూడెం మండలం బిల్లిమిల్లి ఏజెన్సీ గ్రామంలో ఒక గిరిజనుడి హత్య సంచలనం కలిగించింది. ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీలో హత్య జరిగిన ఉదంతం పై ఉలిక్కిపడ్డ ఏజెన్సీ వాసులు. గ్రామానికి చెందిన చోడెం వెంకటేష్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.

ఘటనా స్థలానికి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో చేరుకుని విచారణ చేపట్టిన పోలవరం సీఐ, కొయ్యలగూడెం ఎస్సై.కేసు విచారణ చేస్తున్నామని అతి త్వరలోనే నిందితుడిని పట్టుకుంటాం అని సీఐ మధు బాబు తెలిపారు.

విద్యార్థులకు 30 సైకిళ్లు పంపిణీ

- దాతృత్వం చాటుకున్న యువకుడు

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: విద్యార్థులు సైకిల్ లేక, ఆటో తదితర సౌకర్యాలులేక స్కూలుకు నడిచి వెళ్తున్న ఇబ్బందులను గమనించిన యువకుడు దాతృత్వం చాటుకున్నాడు. మండలంలోని రుస్తుంబాధ పంచాయతీకి చెందిన చింతా ప్రభుదేవా అదే గ్రామానికి చెందిన 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు కొత్త సైకిళ్లను పంపిణీ చేశాడు. తాను నిర్వహిస్తున్న ఎక్లేసియా చర్చి ఏర్పాటు చేసి 14 సంవత్సరాల పూర్తి అయ్యి, 15వ సంవత్స రంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఈ సైకిల్లను పంపిణీ చేసినట్లు ప్రభుదేవా తెలిపారు. ఆదివారం గ్రామస్తుల సమక్షంలో సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధితో ప్రభుదేవా మాట్లాడుతూ ఎన్నో రోజులుగా విద్యార్థులు స్కూలుకి నడిచి వెళ్తున్న తీరును గమనించి సైకిళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించుకుని, కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెన్లీ, వర్ధనపు సుధాకర్,వర్ధనపు రాధా అశోక్,పాలపర్తి పెద్దిరాజు, చింతా లాజరు, గాది కుమార్, తిరుపతి డేవిడ్ రాజు, బండారి పెద్దిరాజు,పెదపాటి రాజశ్రీ, వర్ధనపు హేమలత, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సైకిళ్లు పంపిణీ చేసిన ప్రభుదేవాను పలువురు ప్రసంశించారు.

'నడువు పదిమందిని నడిపించు'

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెంలో వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 201 పశ్చిమగోదావరి జిల్లా సంబంధించి క్యాబినెట్ సమావేశం ఆదివారం జరిగింది. ఏలూరు నుండి అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్ జిల్లా ట్రెజరర్ పి నాగ విగ్నేష్,జోన్ చైర్ పర్సన్ టి మేరీ మాణిక్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ నడువు 10 మందిని నడిపించు అనే నినాదం పై పలు సూచనలు సలహాలు అందించారు. నాగ విగ్నేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఉదయం,సాయంత్రం తమరికి వీలైన ప్రదేశాలలో ఎక్కువగా నడవడం వలన తమ జీవితాల్లో ఎదురయ్యే శారీరక,మానసిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చునని అన్నారు. తొలుత బాపూజీ గ్రహానికి పూలదండ ఆవిష్కరించి వారి ఆశయాలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

సేవా పురస్కారాలకు శ్రీనివాస్ రెడ్డి , రాజు ఎంపిక

పెనుమంట్ర,మేజర్న్యూస్ : కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్,ఫౌండర్,చైర్మన్ కె.చక్రవర్తి ఆధ్వర్యంలోఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం పురస్కరిం చుకుని వివిధ రంగాలలో పలు సేవలు అందిస్తున్న టువంటి సమాజ సేవకులకు గౌరవ ప్రదమైన అవార్డులను అందజే యనున్నారు, నెగ్గిపూడికి చెందిన మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, అధ్యక్షులు కర్రి మురళి శ్రీనివాసరెడ్డికి విశ్వమాత మదర్ థెరిస్సా జీవన సాఫల్య పురస్కారం, వ్యవస్థాపకులు డా.సాక రాజుకి ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డ్ పురస్కారంకి ఎంపికైనట్లు శ్రీనివాస్ రెడ్డి, రాజు, పాత్రికేయులకు తెలిపారు.వారు ఈ పురస్కారాలకు ఎంపిక కావడంపట్ల, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వివిధ సేవా సంస్థలు హర్షం వ్యక్తం చేసారు.

గుర్రపుడెక్క తొలగింపు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం రూరల్,మేజర్ న్యూస్: మండలంలోని కొప్పర్రు గ్రామంలో మొగల్తూరు మురుగు కాలువలో గుర్రపు డెక్క పూడిక తీత పనులను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కలవనిండా గుర్రపు డెక్క పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులు పారదర్శకంగాజరగాలని అన్నారు. అనంతరం ఇదే గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకర్ పాల్గొన్నారు.జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఆపదలో ఉన్నవారు ఉపయోగించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలోజనసేన తెలుగుదేశం, బిజెపిలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్‌చే మరెన్నో సేవా కార్యక్రమాలు

– రాష్ట్రంలోనే పాలకొల్లు ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి
– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు 'నిమ్మల'

పాలకొల్లు,మేజర్ న్యూస్: ది పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారి ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం , ఆత్మీయ సమ్మేళనంలోకారుమూరి వెంకట రత్న నరసింహారావు సభా అధ్యక్షులు, ముఖ్య అతిథిగారాష్ట్ర జలవనరులశాఖమంత్రిడాక్టరునిమ్మల రామా నాయుడుపాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలతో పాటు వ్యాపార,వాణిజ్య రంగాలు తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని పూర్వజన్మ సుకృతం అన్నారు. వాణిజ్య రంగానికి, వ్యాపార రంగానికి పాలకొల్లుకు పెట్టిందిపేరన్నారు. పాలకొల్లు పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాలకు సిసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసు శాఖ రూ.30 లక్షలు అవుతుందని అంచనా వెయ్యగా,10 లక్షలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చుటకు ముందుకు వచ్చుట మంచి శుభ పరిణామం అన్నారు. కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో బొండాడ వెంకటరాజు గుప్తా,ఎన్టీఆర్‌కళాక్షేత్రంపూర్తిచేసి, కళాకారులకు అంకితం చేస్తామని మంత్రి తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలేచేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆగస్టు 15 నుండి ప్రారంభం అవుతున్న అన్నా క్యాంటిన్లకు చాంబర్స్ అఫ్ కామర్స్ వారు 1లక్ష రూపాయలు చెక్కును మంత్రి రామానాయుడుకు అందజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడును ఛాంబర్ఆఫ్‌కామర్స్ వారుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కారుమూరి వెంకట రత్న నరసింహారావు,ప్రధానకార్యదర్శి కనుమూరి వెంకట సీతారామరాజు ,ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ఇనుకొండ రంగారావు, ఆడిటర్ రామరాజు, పెద్దబోట్ల లక్ష్మీనారాయణ,గుణ్ణం సర్వారావు,వెగేశ్న రంగరాజు,రేపాక ప్రవీణ్‌భాను,కొమ్ములమురళీకృష్ణ,కొలుకులూరిజయప్రకాష్ నారాయణ, దేవరపు లక్ష్మీనారాయణ,జక్కంపూడి కుమార్, నెలకుర్తి సత్యనారాయణ, మాటూరి వీర వెంకట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు, రూరల్ బ్యాంకుల బలోపేతం
– మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానిక మార్కెటు యార్డులో పశ్చిమగోదావరి జిల్లా సహకార సంఘములు ,రూరల్ బ్యాంకు ఉద్యోగులు యూనియన్ మహాజన సభ ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులు అంటే నాకు చాలా గౌరవమని, నేను కోపరేటివ్ సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేశానన్నారు. అన్నదాతలకు సహకారం చేసేది సహకార సంఘాలని, మంచి సహకారాలు అందిస్తే రైతులు చిరునవ్వులతో పంటలు పండించి మనకు అందిస్తారన్నారు. అటువంటి సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులు మంచి పే స్కేల్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తేనే రైతులకు మంచి సేవలు అందుతాయి అన్నారు. ఉద్యోగులకు డిసిసిబి, అప్కాబ్ లు నుండి జీతాలు చెల్లించాలని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదేశాలు జారీ చేశానన్నారు.దురదృష్టవశాత్తు జగన్ ఐదేళ్ల పాలనలో ఆదేశాలను తుంగలో తొక్కారన్నారు. దశలవారీగా సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకొచ్చి, రైతులకు మంచి సేవలు అందిస్తామన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్ అంగన్ వాడి సూపర్‌వైజర్లు కంగాల ఝాన్సీ, కె.వెంకాయమ్మ అన్నారు. పెదవాగు ప్రాజెక్టు ముంపుకు గురైన వేలేరుపాడు మండలంలోని అల్లూరి నగర్, ఒంటిబండ గ్రామస్తులకు బియ్యం, కూరగాయలు, చీరలు, దుప్పట్లు, లుంగీలు, కంచాలు గ్లాసులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లూరి కృష్ణమోహన్ కంగాల ఝాన్సీ, కే వెంకయమ్మ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ముంపునకు గురై పిల్లలు పెద్దలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారిని మానవత్వంతో ఆదుకోవాలని సూచించారు. గ్రామాల్లోని 150 మందికి వివిధ రకాల వస్తువులు అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలగర రాము,చందా పండు, హరిబాబు అంగన్వాడి కార్యకర్తలు నూర్జహాన్ వసుంధర సుధా,శ్యామల, నాగమణి,దయామణి, కనక, కన్నమ్మ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ యూత్‌చే నిత్యావసరాలు పంపిణీ

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తామున్నామంటూ అంబేద్కర్ యూత్ సభ్యులు వరద బాధితులకు నిత్యసర సరుకులు పంపిణీ చేశారు.జీలుగుమిల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టు ముంపుకు గురై 12 గ్రామాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామస్తులు సహకారంతో వేలేరుపాడు మండలం ఊటగుంపు, ఒంటి బండ, అల్లూరి నగర్, గ్రామాల ముంపు బాధిత కుటుంబాలకు సుమారు రూ.20వేల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వారు చేసిన సహాయానికి గ్రామస్తులు రాజకీయ ప్రముఖులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ మాజీ ప్రెసిడెంట్ తలారి సతీష్,గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, దారా మనోజ్, గడ్డం జనార్ధన్, మానకొండ మాధవ్,వాసాబత్తుల గంగాధర్, బొంతు వెంకటేశ్వరరావు, గుమ్మళ్ళ జగదీష్,ఎర్రమల శ్రీహరి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మాధురి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక అమీనా పేటలో మాధురి హాస్పటల్ నూతన ప్రారంభోత్సవ శుభ సందర్భంగా ఉచితంగా అన్ని రకముల వ్యాధుల,రక్త పరీక్షలను, ఈసిజి, థైరాయిడ్, అరికాళ్ళు మంటలు, తిమ్మిర్లు, మూర్ఛ వ్యాధి, చాతిలో మంట, నరాలు,గుండె సంబంధిత అన్ని రకములవ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఉభయగోదావరి జిల్లాలమెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై.శ్రీరామ్ మాట్లాడుతూ మాకుమార్తె డాక్టర్ మాధురి ఎం.బి.బి.ఎస్., ఎం.డి.,జనరల్ మెడిసిన్ అపోలో చెన్నైలో వైద్య సేవలు నిర్వహించి. ప్రప్రదంగా పరిసర ప్రాంతాల వారికి అన్ని రకముల వైద్య పరీక్షలు, వైద్యం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం శుభప్రదం అన్నారు. ఈకార్యక్రమంలో వి.నాగ దుర్గ,శ్రీమన్నారాయణ,గొంతిన రామకృష్ణ,రాణి,శైలజ, జి.కృష్ణ వంశి, పుచ్చల భరత్,విటల్ చైతన్య,విటల్‌శ్రీలక్ష్మి,యాళ్లబండి నాని,కట్టా చాందిని,గణేష్‌తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌తో ఉద్యోగ అవకాశాలు

– యువత సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్న్యూస్: ఇంటర్మీడియెట్ పూర్తి కాగానే విద్యార్థులు ఉద్యోగులుగా సాఫ్ట్వేర్‌కంపెనిలో కొలువు చేస్తూఉన్నతచదువులు చదువుకునే అవకాశాన్నిఅందిపుచ్చుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకుఈఅవకాశాన్నికల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 75 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసిన (మ్యాథ్స్ మినహా)మిగతాగ్రూపులకు ఇంటర్మీడియట్ బోర్డ్, హెచ్‌సిఎల్ సంయుక్త ఆధ్వర్యంలోఉద్యోగావకాశాలులభించనున్నట్లుతెలిపారు. 2022-23,2023-24విద్యాసంవత్సరంలో బైపిసి,సీఈసీ,హెచ్‌ఈసి, వృత్తివిద్య కోర్సులు చదివిన వారు అర్హులు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఈ ఉద్యోగాల కోసం జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సుమారు 300 మంది విద్యార్థులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ కావడం జరిగిందన్నారు. వీరికి ఇంటర్మీడియట్ బోర్డు,హెచ్.సి.ఎల్. సంస్థల సంయుక్త ఆధ్వర్యములో ఆగస్టు 1వ తేదీ ఉదయం 9గంటలనుంచి అభర్థుల ఎంపిక ప్రక్రియను వాసవి జూనియర్ కళాశాల,(ఎల్.ఐ.సి.ఆఫీసు దగ్గర) తాడేపల్లిగూడెం నందు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపికలో భాగంగా కొలుత క్యాట్ ఎగ్జామ్,ఇంటర్వ్యూ, చివరగా ఇంగ్లీష్ వర్సంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిలో ఉత్తీర్ణత సాధించిన విద్యర్థులకు ఏడాది శిక్షణ ఇస్తారని,శిక్షణ కాలంలో నాలుగో నెల నుంచి నెలకు రూ.10వేలు చొప్పును స్టైపెండ్ అంద చేయడం జరుగుతుందన్నారు. ఏడాది పాటు శిక్షణ పూర్తి కాగానే హెచ్‌సిఎల్ టెక్నోకంపెని లోకి ఫుల్ టైం ఎంప్లాయ్‌గా తీసుకుని,ఏడాదికి మొదలు జీతంగా రూ.1,7 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీరు డిపిఓ (అసోసియేట్ రోల్) విభాగంలో ఉద్యోగాల అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. పొందవచ్చు.దీనికి అమిటీ,శాస్త్ర,కేఎల్ యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు కింద విద్యార్థులకు హెచ్.సి.ఎల్. కంపెనీ ఏటా రూ.15 వేలు అందజేయటం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9642973350 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

సబ్ జైలు సందర్శించిన న్యాయమూర్తి వరలక్ష్మి

నరసాపురం,మేజర్న్యూస్ : ఉమ్మడి జిల్లా కోర్ట్ ఏలూరు వారి ఆదేశాల మేరకునర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి స్థానిక ఉపకా రాగారాన్ని సందర్శిం చారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జైల్‌లో ఉన్న ముద్దాయిల కేసులను పరిశీలించి జైల్ అదాలత్ నిర్వహించారు. రాజీ పడతగిన కేసులలో ఉన్న ముద్దాయిలు వారిపై ఉన్న కేసులు రాజీ చేసుకోవడం వల్ల త్వరగా కేసు నుండి విముక్తి పొందవచ్చునని, వారిపై కేసు పెట్టిన పిర్యాదుదారునితో వారి కుటుంబ సభ్యుల ద్వారా సంప్రదించి లేక వారి వారి న్యాయవాదులు ద్వారా గాని సంప్రదించి కేసులను రాజీ చేసుకొనే దిశగా ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకోర్ట్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, జైల్ విజిటింగ్ న్యాయవాదిశిరీష,నరసింహరాజు, వెంకటేశ్వరరావు, జైల్ అధికారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశం

నూజివీడు,మేజర్ న్యూస్ : సమాజంలోని వివిధ వర్గాల ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధ శాఖ,గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంబంధితఅధికారులను ఆదేశించారు.చాట్రాయి మండలం మంకొల్లు గ్రామంలో ఆదివారనాడు మంత్రి పార్థసారథి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పార్థసారథి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో తాత్సారంచేస్తేఏమాత్రంఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. త్రాగునీటి సమస్య ఇళ్ల పట్టాల సమస్య, ఇండ్ల స్థలాల సమస్య స్మశాన వాటికలసమస్యలతోఇబ్బందిపడుతున్నట్లుప్రజలు తెలియజేయగా తక్షణమే పరిస్కార మార్గాలు చూడాలని అధికారులకు మంత్రి పార్థ సారథి ఆదేశించారు. తగరం సురేష్ స్మశానవాటికకు గ్రామంలో స్థలం కేటాయించమని కోరగామంత్రి సారథి వెంటనే అధికారులకు అదేశించి స్థలం కేటాయించమని చూచించారు పోతున పల్లి గ్రామానికి చెందిన జీ, రాము, ఇండ్ల పట్టాల సమస్యను, పి,కృష్ణ ఇంటి స్థలాల సమస్యతో పాటుగా ఎసైన్డ్ భూములు ఆన్లైన్ చేయాలని కోరారు.చీపురుపల్లి నుండి పోలవరం వంతెనశిథిలావ్యవస్థలోఉందినిర్మించమని, మత్స్యకా రుల కుభీమా కల్పించాలని ,విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరారు.

బంజారా ఆడపిల్లల కలల పండుగ తీజ్ మహోత్సవం

ఏలూరు,మేజర్ న్యూస్: బంజారా బజరంగీ భేరి సంఘ ఆధ్వర్యంలో ఏలూరులోని దత్తాశ్రమం వద్ద ఉన్న సంఘ కార్యాలయం నందు తీజ్ మహోత్సవం ప్రచార పోస్టర్ ను, కరపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కో కన్వీనర్ బోడా విమలావతి బాయి విడుదల చేశారు. ఈ సందర్భంగా బోడా విమలావతి బాయి మాట్లాడుతూ బంజారా సంస్కృతి ప్రకృతిసిద్ధమైన పండుగలతో,శాస్త్రీయమైన ఆలోచనలతో మిళితమై ఉంటుందని అన్నారు. బంజారా ఆడపిల్లల కలల పండుగయే తీజ్ మహోత్సవం అని అన్నారు.బంజారా బజరంగీ భేరి జిల్లా నాయకులు భూక్యా నాగరాజు మాట్లాడుతూ తీజ్ పండుగ జరపడంలో ముఖ్య ఉద్దేశ్యం పాడి పంటలతో, సిరిసంపదలతో గ్రామాలు కళకళలాడాలని, తమ బంజారా జాతి అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలు చిన్నప్పటి నుండి ఆత్మస్థైర్యం, మానవీయ విలువలతో పెరిగేలా చేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్,జరభల కృష్ణ, ధరావత్ సూరజ్, భూక్యా జ్యోతి, శ్రీ అక్షర,గాయత్రి,స్నేహ,భువనశ్రీ,హిమజ,ఆర్యాహి మొదలగువారు పాల్గొన్నారు.

ముంపు నష్టాల గురించి మంత్రికి వివరించిన మార్టేరు శాస్త్రవేత్తలు

పెనుమంట్ర,మేజర్న్యూస్ : ముంపు నష్టం గురించి వ్యవసాయ శాఖా అచ్చెన్నా యుడుకు వివరించిన మారుటేరు శాస్త్రవేత్తలు. గత రెండురోజులుగా ఉభయగోదావరి జిల్లాలలో కొనసాగుతున్న మంత్రి పర్యటనలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకులు డా.పి.వి.సత్యనారాయణ ,అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, డా.టి.శ్రీనివాస్ పాల్గొని ఉభయ గోదావరి జిల్లాలలోని ముంపు నష్టం తదుపరి కార్యాచరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా తణుకు నగరపాలక కార్యాల యంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని,పశ్చిమ గోదావరి జిల్లాలో జిల్లాలోని మొత్తం వరి విస్తీర్ణం 2.39 లక్షల ఎకరాలు ఉండగా ఇప్పటి వరకు 1.08 లక్షల ఎకరాలలో నాట్లు పూర్తయ్యాయని,మిగిలిన విస్తీర్ణంలో నాట్లు వేయవలసి ఉన్నదని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన ప్రాథమిక అంచనా ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లాలో 1422 ఎకరాలలో నారుమడి, 15,301 ఎకరాలలో ప్రదానపొలం దెబ్బతిన్నట్టుగా తెలిపారు. ముందుగా నాట్లు వేసిన తాడేపల్లిగూడెం, తణుకు చుట్టుపక్కల గ్రామాలలో పంట 25 నుండి 40 రోజుల వయసు ఉండగా ఎర్రకాలువ ముంపు వల్ల చాలాచోట్ల పంట దెబ్బతిన్నట్టుగా తెలిపారు.

ఇది ప్రకృతి వైపరిత్యం కాదు - గత ప్రభుత్వ వైఫల్యమే

– గోస్తనీ నది జి అండ్ వి కెనాల్ ఆధునికరిస్తాం
– వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు
– సోమరాజు ఇల్లిందలపర్రుముంపు ప్రాంతాల సందర్శించిన మంత్రుల బృందం

పెనుమంట్ర,మేజర్న్యూస్ : ఇది ప్రకృతి వైపరీత్యం కాదు వైసిపి ప్రభుత్వ వైఫల్యమే కారణం కాలువలను డ్రైనేజీలు ఐదేళ్లలో కనీసం పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లాపెనుమంట్రమండలంసోమరాజు ఇల్లిందలపర్రులో గోస్తనీ నది, జిఅండ్‌వి పోటెత్తి ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో ఇష్ట గోష్టి నిర్వహించారు. రైతులు కౌలు రైతులను ఆదుకోవాలని విత్తనాలు సరఫరా చేయాలని,ముంపు వాటిల్లకుండా శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రుల బృందానికి వివరించారు.దీనికి పై స్పందించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నాట్లు వేసి నెలరోజులు దాటిందని ఎకరాకు 18వేల రూపాయలు ఖర్చుపెట్టి రైతులు నాట్లు వేశారని రైతులకు పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ బృందంలో హోంమంత్రి వంగలపూడి అనిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ,వివిధ శాఖ అధికారులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పత్రాలు చించి వేసి రైతు,కార్మిక సంఘల నిరసన

ఏలూరు,మేజర్ న్యూస్: రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరులో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు చించి వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం ఏలూరులోని వసంత మహల్ సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతాంగ,కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి.. వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని, పోలవరం నిర్మాణానికి నిధులు కేటాయించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కిసాన్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు మాట్లాడారు. వ్యవసాయ రంగానికి భారీగా నిధుల కోత పెట్టడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, ఏఐటీయూసీ,బికేఎంయు, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్, రంభ కిషోర్, దాసరి రాంప్రసాద్, అరిగెల యోహాన్, ఏ అప్పలరాజు, కడుపు కన్నయ్య, ఎం.ఇస్సాక్,తలారి జయరాజు, కే ఎస్ ఎన్ మూర్తి, వైయస్ కనకారావు, వేల్పుల వెంకటేశ్వరరావు, సేవాదళ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డిపార్ట్మెంటల్ పరీక్షకు 101 మంది హాజరు

ఏలూరు,మేజర్న్యూస్ : ఆదివారం జరిగిన డిపార్ట్మెంటల్‌పరీక్షలలో 101 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్. కె.ఖాజావలి చెప్పారు. డిపార్ట్మెంటల్ పరీక్షలు ఏలూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఇ పాఠశాలలో ఆగష్టు, 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.పరీక్షల తొలిరోజు ఆదివారం ఉదయం జరిగిన పరీక్షలలో 119 మంది అభ్యర్థులకు గాను 101 మంది అభ్యర్థులు హాజరయ్యారని,మధ్యాహ్నంజరిగినపరీక్షలలో132మంది అభ్యర్థులకుగాను 108 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని ఆర్డీఓ ఖాజావలి తెలియజేశారు.